క్లుప్తంగా

జీజేఆర్ కప్ క్రీడా పోటీలు



జల్మాలకుంట తండాలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో జీజేఆర్ కప్ క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పరుగు పందెం, ముగ్గుల పోటీలు, టెన్నిస్ పోటీలు నిర్వహిస్తున్నారు. శనివారం ఆయా గ్రామాల్లో క్రీడా పోటీలను సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేచల్‌నాగేందర్, ఉప సర్పంచ్ రవీందర్, బోడు నాయక్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సంతోష్

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కర్నాని యాదగిరి ఇటీవల మృతి చెందాడు. దీంతో టీఎంపీఎస్ రాష్ట్ర చైర్మన్ ఈదునూరి సంతోష్ ముదిరాజ్ రూ.5వేలు ఆర్థికసాయాన్ని శనివారం మృతుడి కుటుంబీకులకు అందజేశారు. అలాగే గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య బియ్యం, కాంగ్రెస్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఇందుర్తి సీతారాంరెడ్డి రూ.6,500, ఆదె రాంబాబు రూ.5వేలు, సర్పంచ్ పాలెల్లి సురేష్ రూ.5వేలు, కర్నాని వీరయ్య రూ.2వేలు, దొనకొండ యాదగిరి రూ.3వేలు, రత్నం లక్ష్మాజి రూ.1000, గోలి కోటిరెడ్డి రూ.2వేలతోపాటు మరికొందరు బియ్యం ఇతర వస్తువులను సాయమందించారు.

తాళ్లసింగారంలో..

నూతనకల్ : తాళ్లసింగారం గ్రామానికి చెందిన గుంటోజు వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం, బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి రూ. 5వేల నగదు, తండు సైదులు 25కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్స శ్రీహరి, చేపూరి శ్రీనివాస్‌రెడ్డి, చూడి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలి

కోదాడఅర్బన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించబోయే టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ముత్యాలు మధ్యాహ్న భోజన కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం కోదాడలోని సీఐటీయూ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీదేవా స్వచ్ఛంద సంస్థను తీసుకొచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల వేతనం పెంచి 16 నెలలు అవుతున్నా నేటికీ అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాళ్లు గురజాల తిరుపతమ్మ, సుంకర అన్నపూర్ణమ్మ, రామానుజమ్మ, నాగలక్ష్మి, రమణ, పద్మ, సుజాత, సైదమ్మ, బుజ్జి పాల్గొన్నారు.

చెత్త బుట్టల పంపిణీ



చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలోని 10వ వార్డులో సుధాకర్ పీవీసీ చైర్మన్ మీలా మహదేవ్ అందించిన చెత్త బుట్టలను జాహ్నవి టౌన్‌షిప్‌లో ఉంటున్న కుటుంబాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, జాహ్నవి టౌన్‌షిప్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలకి అర్జున్ సేవలు మరువలేనివి

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాలకి అర్జున్ చేసిన సేవలు మరువలేనివని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండల పరిధిలోని దోరకుంటలో అర్జున్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మాజీ సర్పంచ్‌గా, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా, ఎంపీటీసీగా, పార్టీ మండల అధ్యక్షుడిగా ఆయన గ్రామానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వంగవేటి రామారావు, సీతారాంరెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి.. వైఎస్సార్

సూర్యాపేట : పేద ప్రజలు మెచ్చిన మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సాజిద్‌ఖాన్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మంక్రాస్ రోడ్డు అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి 74 లీటర్ల పాలతో అభిషేకం చేశారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాజిద్‌ఖాన్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షలను వైఎస్ రాజశేఖరరెడ్డి నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు రాజాబాబుగౌడ్, ఉప్పల మధు, ఉపేందర్‌రెడ్డి, రాజు, యలమంచమ్మ, మంగమ్మ, సుజాత, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో వైఎస్సార్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సాజిద్‌ఖాన్ తదితరులు



పెన్‌పహాడ్ : చీదెళ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నూతనకల్ : వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

పెన్‌పహాడ్ : పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచాడని వైఎస్సార్‌టీపీ గ్రామశాఖ అధ్యక్షుడు మామిడి పరశురాములుగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతును రాజుగా మార్చడం కోసం జలయజ్ఞం ద్వారా ప్రాజెక్టులను నిర్మించిన ఘనత వైఎస్సార్‌దే అని కొనియాడారు. 108, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంట్, మహిళా సంఘాలకు పావులా వడ్డీ రుణాలు, రైతు రుణమాఫీ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన చరిత్ర వైఎస్సార్‌ది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రమళ్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూరి శేఖర్, మండవ ఉదయ్‌కుమార్, రమేష్‌రెడ్డి, ఉపేందర్, జాల నాగరాజు, రాము, గోపి, వినోద్, శ్రీకాంత్, సైదులు, మస్తాన్, బొట్టిపర్తి గోపయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు ముత్యం రవిగౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వైఎస్సార్ ప్రతి ఒక్కరి గుండెలో పదిలమై ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు ఇమ్మారెడ్డి నవీన్‌రెడ్డి, శంభయ్య నాయుడు, చందా వెంకన్న, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

15న బీసీ రాజకీయ ప్లీనరీ

అర్వపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 15న జరిగే బీసీ రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం అర్వపల్లిలో సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉన్నట్లయితే బీసీల్లోని అన్ని కులాలు కూడా రాజకీయ రంగంలో ముందుంటారని అన్నారు. ఇందుకోసం బీసీలోని అన్ని కులాలు సంఘటితమై ఐక్య ఉద్యమాలు చేపట్టి హక్కులను సాధించుకోవాలని సూచించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు 60సీట్ల చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, కాపా వెంకటేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ పి.ప్రభాకర్, కడారి నరేష్, మామిడాల రాజలింగం, లింగయ్య, టిల్లు, తరుణ్, మహేష్, కృష్ణమూర్తి, రాములు, పండు, కొమారి నాగరాజు, వెంకన్న, సైదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

నాగారం : మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరువాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని బహుజన సమాజ్‌పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం పేరబోయినగూడెం శివారులో ఉన్న బిక్కేరు వాగును పరి శీలించి మాట్లాడారు. ఇసుక గుత్తేదారు ఇసుక రవాణాకు అడ్డగూడూరు నుంచి అనుమతులు తీసుకొని నాగారం మండలంలోని పేరబోయినగూడెం, వర్ధమానుకోట నుంచి వందలాది లారీల ఇసుకను రవాణా చేస్తున్నాడని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న ప్రజలపై అక్రమ కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే ఇసుక అక్రమ రవాణాను నిలిపివేయాలని, లేని పక్షంలో రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఆయనతో బీఎస్పీ నాయకులు ఉన్నారు.

కాసర్లపహాడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉపేందర్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్లపహాడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వేముల ఉపేందర్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ ఉపేందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులు ప్రారంభం



బందరామారంలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : మండల పరిధిలోని బందరామారం గ్రామంలో శనివారం పలువురు బీఆర్ఎస్ నాయకులు సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో గ్రామంలో సీసీరోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఉపసర్పంచ్ పులుసు ఇందిరాఉప్పలయ్య, నాయకులు జీసీ రెడ్డి, అంజయ్య, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన

అర్వపల్లి : తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. శనివారం కోమటిపల్లి గ్రామంలో సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో తెలంగాణకు హరితహారం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమళ్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, మల్లెపాక ప్రియాంక, గ్రామస్తులు పాల్గొన్నారు.



కోమటిపల్లిలో ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

బదిలీపై వెళ్తున్న వారికి సన్మానం



తుంగతుర్తిలో సీఐలను సన్మానిస్తున్న సిబ్బంది



మద్దిరాలలో ఎస్‌ఐను సన్మానిస్తున్న సిబ్బంది



అర్వపల్లి : వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న బీఎం రామకృష్ణ, బ్యాంక్ సిబ్బంది

తుంగతుర్తి : తుంగతుర్తి సీఐగా పనిచేసి సూర్యాపేట డీఎస్‌బీకి బదిలీపై వెళ్తున్న సీఐ నాగార్జున గౌడ్‌ను శనివారం పోలీసు సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే తుంగతుర్తి నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన కె.బ్రహ్మమురారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : స్థానిక ఎస్‌ఐ నర్సింగ్ వెంకన్న బదిలీపై పెన్‌పహాడ్ మండలానికి వెళ్తుండటంతో శనివారం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మల్లయ్య, శ్రీనివాస్, వెంకట్, నారాయణరెడ్డి, గుండాల సతీష్, మధుసూదన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన వేణుగోపాల్‌కు సన్మానం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ఎస్‌బీఐ ఫీల్డ్ అధికారిగా పనిచేస్తూ తుంగతుర్తి ఎస్‌బీఐ మేనేజర్‌గా పదోన్నతిపై వెళ్తున్న వేణుగోపాల్‌ను బ్రాంచిలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ బదావత్ రామకృష్ణ, పీఓ అక్షయవర్మ, క్యాష్ అధికారి వెంకన్న, బ్యాంక్ సిబ్బంది పృథ్వీరాజ్, రమేష్, నవీన్, సీఎస్పీలు సూకల మల్లికార్జున్, నర్సింహాచారి, సోమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న వ్యవసాయ పనులు

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా వ్యవసాయ సాగు పనులు జోరందుకున్నాయి. ఇటీవల కురిసిన మోస్తరు వర్షాలకు రైతులు బిజీబిజీగా ఉన్నారు. మెట్ట పంటలే కాకుండా వరి సాగు పనులు చేపట్టారు. మొలకెత్తని విత్తనాల స్థానంలో మరోసారి పత్తి విత్తనాలు విత్తుతున్నారు. గొర్రు, గుంటుక తోలడం పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. కొందరు రైతులు పత్తిచేనులో కలుపుతీత పనులు చేపడుతున్నారు. పుష్కలంగా నీరుండి అక్కడక్కడ ముందుగా నారుపోసిన వారు నాట్లు వేయిస్తున్నారు. ఒక ట్రెండు భారీ వర్షాలు పడితే సాగు పనులు మరింత ఊపందుకోనున్నాయి.

ఊరటనిచ్చిన వర్షం

పెన్‌పహాడ్ : మండలంలో వానాకాలంలో పత్తి, కంది పంటలు సాగు చేస్తారు. పత్తి 1500 నుంచి 2వేల ఎకరాల వరకు, కంది 1000ఎకరాల వరకు సాగవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఖరీఫ్‌లో రైతులు జూన్ మొదటి వారంలో విత్తనాలు వేసేవారు. కానీ ఈ ఏడాది వారం, పది రోజుల పాటు వర్షాలు ఆలస్యంగా రావడంతో అన్నదాతలు విత్తనాలను ఆలస్యంగా వేశారు. గత నెల మొదటిసారి వర్షం కురవడంతో అన్నదాతలు విత్తనాలను వేసుకున్నారు.



పెన్‌పహాడ్‌లో పత్తి గింజలు పెడుతున్న కూలీలు



గట్టికల్లులో వరినాట్లు వేస్తున్న కూలీలు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అర్వపల్లి : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల నుతొలగించే క్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అర్వపల్లి పట్టణ ఫీడర్ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఏఈ వాస శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాజిరెడ్డిగూడెం, అర్వపల్లిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



తిరుమలగిరిలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్మికులు



అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



ఆత్మకూరులో..



నూతనకల్‌లో..

తిరుమలగిరి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు మూడవ రోజు శనివారం తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బక్కయ్య, మహేష్, నాగన్న, రాజు, సైదులు, నాగయ్య, గౌరయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ కోరారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న మూడో రోజు సమ్మెలో పాల్గొని మాట్లాడారు. జీఓ నంబర్ 51ని వెంటనే రద్దు చేయాలని, కార్మికుడు మరణిస్తే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కారోబార్లందరినీ బిల్ కలెక్టర్లుగా నియమించాలని, కనీస వేతనం రూ. 19,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సయ్య, ఎల్లమ్మ, సత్తెమ్మ, మట్టయ్య, దూదియా, వెంకన్న, రమణయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె శనివారం మూడవ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సాగర్, ఈదయ్య, వెంకన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : గ్రామ పంచాయతీల్లో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లను ప్రభుత్వం వెంటనే పర్మనెంట్ చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 3వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, షేక్ యాకూబ్, ప్రవీణ్, గంట వెంకన్న, బాషావియా, మహంకాళి యుగేందర్ పాల్గొన్నారు.

మూడవ రోజూ కొనసాగిన సమ్మె

ఆత్మకూర్ (ఎస్) : పలు డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె శనివారం మూడవ రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బండారు సైదులు మాట్లాడారు. కింది స్థాయిలో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి మున్సిపాలిటీ తరహాలో వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు పీటర్, పిడమర్తి ప్రసాద్, పవన్‌కళ్యాణ్, ఎండీ షఫీ, గద్దం సంధ్య, ఆరెంపుల సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కారోబార్‌ల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శంభయ్య అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట మూడో రోజు నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్.. ప్రయాణికుల పరేషాన్

- అర్వపల్లి జంక్షన్‌లో కనిపించని సూచిక బోర్డులు
- జంక్షన్ వద్ద తుంగతుర్తి దారి ఎటో తెలియక ప్రయాణికుల ఇబ్బందులు
- నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరినా పట్టించుకోని అధికారులు



అర్వపల్లిలో తుంగతుర్తికి వెళ్లే రోడ్డు

అర్వపల్లి : సూర్యాపేట-జనగామ, నకిరేకల్-తానంచర్ల రెండు జాతీయ రహదారులకు ప్రధాన కూడలైన అర్వపల్లిలో వై జంక్షన్‌ను నిర్మించారు. ఈ జంక్షన్ నుంచి నకిరేకల్-తానంచర్ల రోడ్డులో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. కానీ సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు కూడలి వద్ద కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. నకిరేకల్-తానంచర్ల హైవే విస్తరణ, అర్వపల్లిలో వై జంక్షన్‌ల నిర్మాణాల సందర్భంగా తుంగతుర్తికి వెళ్లే రోడ్డులో హైవే అధికారులు తుంగతుర్తిని సూచించే నేమ్ బోర్డ్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తోంది. రెండు హైవేల నుంచి వచ్చే వాహనదారులు అర్వపల్లిలో తమ వాహనాలను నిలిపి అక్కడ ఉన్నవారిని తుంగతుర్తికి దారి ఎటు అని అడిగి తెలుసుకోవాల్సి వస్తుంది. స్థానికులు, చుట్టు పక్కల వారికి మాత్రమే తుంగతుర్తి దారి తెలిసి ఉంటుంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి దారి తెలియక అవస్థలు పడుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిష్ప్రయోజనం..

అర్వపల్లి జంక్షన్‌లో తుంగతుర్తికి వెళ్లడానికి దారిని చూపించే నేమ్ బోర్డును ఏర్పాటు చేయాలని పలువురు గతంలోనే సంబంధిత అధికారులను కోరారు. కానీ వారి నుంచి ఎలాంటి స్పందన లేదని ప్రయాణికులు అంటున్నారు. ఈ హైవే వెంట ఉన్న ప్రతి గ్రామంలో ఆయా గ్రామాల పేర్లను సూచించే నేమ్ బోర్డ్‌లు ఏర్పాటు చేశారు. కానీ అర్వపల్లి జంక్షన్ వద్ద మాత్రం ఇంత వరకు బోర్డు ఏర్పాటు కాలేదు. ఇటీవల జరిగిన గ్రూప్-4 పరీక్షలకు ఉమ్మడి జిల్లా నుంచి అనేక మంది పరీక్ష సెంటర్‌ల కోసం తుంగతుర్తికి వెళ్లడానికి అనేక ఇబ్బందులు పడ్డారు. వీరంతా జంక్షన్ వద్ద ఆగి దారి తెలుసుకొని వెళ్లాల్సి వచ్చింది. ఇంత పెద్ద హైవే రోడ్డు విస్తరించి చివరకు తుంగతుర్తిని సూచించే బోర్డును ఏర్పాటు చేయకపోవడం ఏమిటని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అర్వపల్లిలో తుంగతుర్తికి వెళ్లే దారిని సూచించే బోర్డును ఏర్పాటు చేయాలని ప్రయాణికులు హైవే అధికారులను కోరుతున్నారు.

ప్రయాణికులకు నిత్యం ఇబ్బందులు



అర్వపల్లి వైజంక్షన్‌లో తుంగతుర్తికి వెళ్లే రోడ్డుకు నేమ్ బోర్డు లేక నిత్యం ప్రయాణికులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు రోడ్డు వెంట వాహనాలు ఆపి మా దగ్గరకు వచ్చి దారి అడుగుతున్నారు. బోర్డు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు సమస్య తీరుతుంది.

– లింగంపల్లి సీతారాములు, అర్వపల్లి

అర్వపల్లి జంక్షన్ వద్ద సూచిక బోర్డు లేదు



నకిరేకల్-తానంచర్ల జాతీయ రహదారిని విస్తరించారు. దీంతో ఈ రూట్లో హైవేపై తిరిగే వాహనాల సంఖ్య పెరిగింది. కానీ అర్వపల్లి జంక్షన్‌లో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం దారిని సూచించే బోర్డు లేదు. దీంతో నిత్యం సమస్యలు వస్తున్నాయి. రోడ్డు విస్తరణ సమయంలోనే బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇంత వరకు చేయలేదు. వెంటనే బోర్డును ఏర్పాటు చేయాలి.

– మల్లెపాక సాయిబాబ, తుంగతుర్తి

జాబ్ మేళాకు 200 మంది హాజరు

కోదాడఅర్బన్ : ప్రముఖ కంపెనీలు కోదాడ వంటి గ్రామీణ ప్రాంతంలో జాబు మేళా నిర్వహించడం నిరుద్యోగ యువతకు వరం అని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం కోదాడలోని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువకులకు హెచ్‌సీఎల్, విప్రో, కాగ్నిజెంట్, బ్యాంకింగ్ కంపెనీలు నిర్వహించిన జాబ్‌మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జాబ్‌మేళాకు 200 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులను ఇంటర్వ్యూ, రాత పరీక్ష ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజినెస్ హెడ్ సందీప్, కిరణ్, రాకేష్, కృష్ణ, కళాశాల అధ్యాపకులు కె.లక్ష్మి, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.



జాబ్ మేళాలో పాల్గొన్న అభ్యర్థులు

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

మద్దిరాల : ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. జి.కొత్తపల్లికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగవెల్లి వెంకటనర్సింహారావు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటంతో శనివారం ఆయనను పరామర్శించారు. ఎమ్మెల్యే కిశోర్ పంపించిన రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, గుడ్ల వెంకన్న, కన్న వీరన్నగౌడ్, జలకంట్ర చంద్రమౌళి, గంగవెల్లి రాజేంద్రప్రసాద్, బొబ్బిలి ఉప్పలయ్య, పులిగిల వెంకన్న ఉన్నారు.